సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
శనివారం 20 ఏప్రిల్ 2024
పేజీలు : 11

స్పెషల్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో

# పర్యవేక్షించి సమస్యలపై రిపోర్టు తయారు చేయాలి



**టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్19)ః

జిల్లాలోని స్పెషల్ అధికారులు, పంచాయితీ సెక్రెటరిలు ప్రతి గ్రామాన్ని తప్పనిసరిగా పర్యవేక్షించి గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి రిపోర్టు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయితీ సెక్రెటరిలు ప్రతి రోజు మీ పరిధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని, గ్రామ పరిశుభ్రత,త్రాగు నీరు, విద్యుత్, వీది లైట్లు, నర్సరీ , హరితహారం మొదలైన మిగతా 2లో

# కాసాని తొలి నామినేషన్

**పలువురు నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారికి అందజేసిన కుటుంబ సభ్యులు**

రాజేంద్రనగర్ , మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : చేవేళ్ళ పార్ల మెంట్ నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తన తొలి నామినేషన్ సెట్‌ను శుక్రవారం నాడు జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంకకు సమర్పించారు. మిగతా 2లో





అకాల వర్షానికి

# బొప్పాయి తోట ధ్వంసం

- లక్షల పెట్టుబడితో బొప్పాయి తోట సాగుచేసిన రైతు
- రూ.7లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన
- ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) ఃరంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన ఆకాల వర్షం, ఈదురుగాలుల వానాకు రైతు గుర్రాల బల్వంత్‌రెడ్డి బొప్పాయి తొట పూర్తిగా ధ్వంసమై బొప్పాయి కాయాలన్ని రాలిపోయి రైతుకు నిలువున నష్టం వాటిల్లింది. రైతు బల్వంత్‌రెడ్డి తనకున్న పది ఎకరాల భూమిలో 7ఎకరాల భూమిలో గతేడాది జూన్ మాసంలో బొప్పాయి తోట సాగు చేశాడు. మిగతా 2లో



ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికల్లో

# సైనికుడిలా పనిచేయాలి....

- 30 రోజులు నా కోసం పనిచేస్తే..మీ కోసం 5ఏళ్లు పనిచేస్తా
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి
- చేవెళ్ల ఎంపి అభ్యర్థి డా.రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన రంజిత్ రెడ్డి
- బషీరాబాద్ మండలంలో విస్తృత ప్రచారం



బషీరాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్19)ః

రానున్న రోజుల్లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి తెలి పారు. శుక్రవారం ఆయన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండలంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మిగతా 3లో

## ఎన్నికల సంఘం నిర్ధారించిన నియమ నిబంధనల మేరకు పని చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : ఎన్నికల సంఘం నిర్ధారించిన నియమ నిబంధనల మేరకు పని చేయాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్, రాజీవ్ చాబ్రా అధికారులకు ఆదేశించారు. మిగతా 2లో

## అభ్యర్థులు చేసే ఖర్చులను జాగ్రత్తగా నమోదు చేయాలి

**ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా**



3లో

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలి : కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండర్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ వోట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫాంట్ జీసస్ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ లోనే ఓటు గురించి తెలుసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకొని సరైన నాయకున్ని ఎలా ఎన్నుకోవాలో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమిషనర్ బీ.సుమన్‌రావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఆర్పీలు, కాళాశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, సీనియర్ లెక్చరర్ అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.


## అనుమతిలేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత - కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): మాడ్గుల మండలం కలకొండ సమీపంలోని వాగు నుండి ఎలాంట ప్రభుత్వ అను మతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు నెంబర్ ప్లేట్‌లు లేని ట్రాక్టర్లను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు శుక్రవారం ఉదయం కలకొండ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నెంబర్ ప్లేట్‌లు లేని రెండు ట్రాక్టర్లను గుర్తించి డ్రైవర్లను అధుపులోకి తీసుకోవడంతో పాటు రెండు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బైరాపూర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు కుడుముల వెంకటేష్, కొండుపూరి సురేష్‌లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సి.ఐ తెలిపారు.

## రంజిత్‌రెడ్డిపై ఉద్దేశపూరితంగా దుష్ప్రచారం





బషీరాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : వికారాబాద్ జిల్లాలోని నావల్గిలో రైళ్లు ఆపేందుకు తాను పలుమార్లు కృషి చేశానని రంజిత్ రెడ్డి చెప్పారు. నావాల్గిలో రైలు ఆపేందుకు పోరు చేయలేదని బురద జల్లే ప్రయత్నం చేస్తున్న కొన్ని శక్తులు ఆ సమస్యపై పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్, రాష్ట్రం నుంచి కేంద్ర కేబినెట్‌లో ఉన్న కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన చేవెళ్ళ ఎంపీ రంజిత్ రెడ్డి వివరించారు. అయితే ఈ విషయంలో తన విజ్ఞప్తి ని పట్టించుకోని కేంద్ర ప్రభుత్వమిన, అందుకు కావాల్సిన అడ్డుపుల్లలు వేసిన వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డే నని ఆన విమర్శించారు.

# చెత్తమయంగా మారిన మీర్‌పేట్ మున్సిపల్ రహదారులు







బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19): మీర్పేట్ కార్పొరేషన్ చెత్త మయంగా మారుతోంది. గల్లీలో ప్రధాన రహదారులలో చెరువు కట్టలపై చెరువు నీటిలో ఇలా ఎక్కడ చూసినా కుప్పలు తెప్పలుగా చెత్త దర్శనం ఇస్తోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పౌరులు అనేకమంది వ్యాపారస్తులు అనేకమంది చెత్త తీసుకొని వచ్చి కాలువల వెంట చెరువుల వెంట రహదారుల వెంట పడవేస్తున్నారు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా కొందరు చిరు వ్యాపారులకు చాలాన్లు వేసి చేతులు దులుపుకోవడం తప్ప పారిశుధ్యం పై సరైన దృష్టి సారించడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూతనంగా వచ్చిన కమిషనర్ ఒక్కసారైనా కాలనీలో ఏం జరుగుతుంది, చెత్త ఎలా పారేస్తున్నారని అబ్జర్వేషన్ చేయలేక పోయే పరిస్థితిలో ఆయన వ్యవహరిస్తున్నారని పలువురు అనుకుంటున్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు అంటూ అధికారులు చేసే హెచ్చరికలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. రహదారుల వెంట ఎన్ని బోర్డు లు పెట్టి సూచనలు చేసిన ప్రజల తీరు మారడం లేదు. దానికి మున్సిపల్ సిబ్బంది కూడా సహకరించడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త దర్శనమిస్తోంది.

★కంపు కొడుతున్న ప్రధాన రహదారులు

మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో పాటు శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఇతర సిబ్బంది చెత్త తరలింపు పై ఎప్పటికప్పుడు దృష్టి సారించాల్సి ఉండగా మీర్పేట్ లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నగా కార్పొరేషన్ అధికారులకు చూసి చూడనట్లు వెళ్తున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది సైతం తమకు ఎందుకులే అని మిన్నకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులు సైతం నిత్యం చెత్తతో నిండిపోవడం ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ ఎంత సక్రమంగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు సిర్లీ హిల్స్ నుంచి లెనిన్ నగర్ వరకు వెళ్లేదారిలో గల స్మశాన వాటిక వద్ద ప్రధాన రహదారి మొత్తం చెత్తతో నిండిపోయి దుర్వాసన వ్యాపిస్తుందని పరిసర కాలనీల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు చెత్తపై గేదెలు పందులు కుక్కలు తచ్చాడుతూ, పరిస్థితిని మరింత దారుణంగా మారుస్తున్నాయని వారు వాపోతున్నారు. లెనిన్ నగర్ స్మశాన వాటిక పెద్ద చెరువు కట్టమీద సైతం చెత్త కుప్పలుగా దర్శనమిస్తోంది ఇక కాలనీలలోని గల్లీలలో సైతం చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. చెత్త తరలింపు పేరుతో లక్షలలో ఖర్చు చేస్తున్నట్లు రికార్డులను నమోదు అవుతున్న వాస్తవ పరిస్థితులు మాత్రం అధ్వానంగా ఉంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

★తూతూ మంత్రంగా చాలానాలు

ఎక్కడెక్కడ చెత్త కుప్పలు పేరుకపోతున్నాయో గమనించి ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెడితే చెత్త వేసే వారిని నియంత్రించే అవకాశం ఉంటుంది. అయితే మీర్పేట్ అధికారులు మాత్రం ఎప్పుడో ఒకప్పుడు ఒకరిద్దరు సామాన్యులను పట్టుకొని చాలానాలు విధించి ఆ తర్వాత మళ్లీ కన్నెత్తి చూడడం లేదని తెలుస్తోంది. దీనితో ప్రధాన రహదారులపై అనేకమంది వ్యాపారులు ఇతరులు చెత్తను సంచులలో తీసుకువచ్చి పడేస్తున్నారు. కనీసం నాలుగు రోజులకు ఒకసారి చెత్త వాహనం వస్తుంది, దానిని వెంటనే తొలగించవలసిన సిబ్బంది సైతం పట్టించుకోవడం లేదు దానితో ఎక్కడ చెత్త అక్కడ పేరుకు పోతోంది. తూతూ మంత్రంగా చాలానాలు వేయడం కాకుండా చెత్త వెయ్యకుండా పటిష్ట చర్యలు తీసుకుంటేనే పరిస్థితిలో మార్పు వస్తుందని అధికారులు ఆ దిశలో చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

## ఎన్నికల సంఘం నిర్ధారించిన నియమ నిబంధనల మేరకు పని చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సెంథిల్ కుమారన్, రాజీవ్ చావ్రా శుక్రవారం రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ నగర్ లోని నారం గెస్ట్ హౌస్ లో వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్, రాజీవ్ చావ్రా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, ఇతర అధికారులతో కలిసి ఎఆర్ఓలు, నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీములు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఎస్.ఎస్.సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతతో సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం రుగుతుందన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సివిజీల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు. ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సేహ్నా, ఎఆర్ఓలు వెంకట్ రెడ్డి, సూరజ్ కుమార్, సాయిరామ్, డిసిపి, అన్ని టీముల నోడల్ అధికారులు, ఎంసిసి టీం, అకౌంటింగ్ టీం సభ్యులు, పోలీసు టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాసాని తొలి నామినేషన్

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలోని సీనియర్ బీఆర్ఎస్ నాయ కులు జి.నాగేందర్ గౌడ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి తదితర నాయకులతో పాటు ఆయన కుమారులు కాసాని వీరేశం, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్‌లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంకకు ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. మరో రెండు దఫాల్లో నామినేషన్ వేయనున్నట్లు ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు.

మరో దఫా నామినేషన్ పత్రాలనుఈ నెల 22న దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ నెల 25న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేసేందుకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

## అకాల వర్షానికి
# బొప్పాయి తోట ధ్వంసం

**మొదటిపేజీ తరువాయి...** వేపుగా పెరిగిన బొప్పాయి చెట్లు, బొప్పాయి పండ్లు, కాయాలు, వానకు పూర్తిగా నెలపాలయ్యాయి. ఎకరాకు రూ.60వేల నుంచి70వేల వరకు ఖర్చు వచ్చిందని, రంజాన్‌మాసంలో రోజుకు రూ.2వేల చొప్పున చిల్లర ఖర్చులు వచ్చాయే తప్పా లాభాలు వచ్చే సమయంలో అకాల వర్షం రావడంతో సుమారు రూ.7లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. తాను బొప్పాయి పంటపై పెట్టుకున్న ఆశలు అడియాసాలు అయ్యాయని ఆవేధన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు బొప్పాయి తోటను పరిశీలించి ప్రభుత్వంచే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకున్నారు.

### స్పెషల్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో
## పర్యవేక్షించి సమస్యలపై రిపోర్టు తయారు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామ పరిధిలో ముందు ఎలా ఉంది, తర్వాత ఎలా ఉంది అనేది ఫోటో గ్రాఫ్స్‌తో పాటు రిపోర్టు ఇవ్వాలన్నారు.గ్రామస్థాయిలో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు.లేబర్ మోబిలైసేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ టెలికాన్ఫరెన్సులో డిఆర్‌డిఎ శ్రీనివాస్,డిపిఓ డా.జయసుద,ఎంపిడిఓలు, ఎంపిఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు చేసే ఖర్చులను జాగ్రత్తగా నమోదు చేయాలి

● ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా,ధృవ్ భోలాలు అధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం వ్యయ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్‌లతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరములో టీం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతోఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలనీ ఇన్ కమ్ టాక్స్, బ్యాంకు అధికారులను ఆదేశించారు. పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్, అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారీ దిన పత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణి పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. లావాదేవీల పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. అన్ని టీం లు జాగ్రత్తగా ఉండి పర్మిషన్స్ సరిగా ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు. ఎన్ ఓ సి గ్రీవెన్స్ టీం ద్వారా సీజ్ చేసిన డబ్బు, మద్యం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. సువిధ పోర్టల్ లో నమోదు పై రాజకీయ పార్టీల వారికీ అవగాహన కల్పించమని, ఎం సి సి నియమ నిబంధనలు పాటించేల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో చెక్ పోస్టుల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలు ముమ్మరం చేయడం తో పాటు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి పెట్టామని తెలిపారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవెన్స్ కమిటీ సెంటర్ మరియు ఎం సి ఎం సి మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి సి నోడల్ అధికారి కృష్ణ రెడ్డి, ఎక్స్ పెండిచర్ మానిటరింగ్ నోడల్ అధికారి రాజేందర్ రెడ్డి, నోడల్ అధికారులు, ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు, కానిస్టేబుల్ మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఏప్రిల్ 19) : ద్విచక్ర వాహనాన్ని వెనుకాల నుండి కారు ఢీకొట్టిన ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి, ఈ ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్ సమీపం లోని డీ మార్ట్ వద్ద గురువారం రాత్రి జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం... హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ ఆవుటర్ రింగ్ రోడ్ సమీపంలోని డీ మార్ట్ ముందు సరూర్ నగర్ మహిళ పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పర్వతం ధనుంజయ(45) భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఘట్ కేసర్ లో జరిగిన బంధువుల ఫంక్షన్ కు హాజరై తిరిగి రాత్రి 11.45 గంటలకు ఉప్పల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళు న్నాడు. ముందుగా వెళుతున్న ధనుంజయ వాహనాన్ని వెనకాల నుండి వేగంగా వచ్చిన షిఫ్ట్ కారు(టీఎస్ 22 టీఏ 2193) ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ కింద పడిపోవడంతో ధనుంజయ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య, ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులకు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నగరం లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఐఏఎస్ లో ఉత్తమ ర్యాంకు సాధించిన

# తరుణ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



ఐఏఎస్ సాధించిన తరుణ్‌ను సన్మానిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మంచన్ పల్లీ గ్రామానికి చెందిన తరుణ్ యూపీఎస్సీ పరీక్ష లో 231 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా ఎన్నిక కావడంతో కుల్కచర్ల మండల కాంగ్రెస్ నాయకులు బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య తరుణ్ గ్రామానికి వెళ్ళి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు అనేందుకు తరుణ్ ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. నేటి యువత తరుణ్ ను ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నరసిహులు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికల్లో సైనికుడిలా పనిచేయాలి



ఏకాంబరేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపి,ఎమ్మెల్యే.

మొదటిపేజీ తరువాయి...

ఉదయం 8 గంటలకు బషీరాబాద్ మండలంలోని ఏకాంబరేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజలు నిర్వహించిన తర్వాత స్ట్రీట్ కార్నర్ మీటింగులలో పాల్గొన్నారు. బషీరాబాద్ మండలంలోని మైల్వార్,ఏక్మామై, దామర్చేడ్, నవల్గా, గొట్టిగఖుర్దు, కాశీంపూర్, మంతటి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల్లో ఎంపి రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలకు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఆ వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి ఆరు గ్యారంటీలు తీసుకువస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేయాలన్నారు. కాగా, ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే రైతులకు రుణమాఫీ జరుగుతుందని ఆయన వెల్లడించారు.రాబోయే రోజుల్లో ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో ప్రగతి బాటలు వేస్తామన్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని అన్నారు.దేశంలో సంక్షేమం చేసింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే చేసిందని పేర్కొన్నా రు. పదేళ్ల బిఆర్ఎస్, బిజెపి పాలనలో పేదోడిని దోచి పెద్దోనికి పెట్టడం తప్ప ఈ రెండు ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.అదే విధంగా మన తాండూర్ నియోజవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభ, యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మహిళలు,కార్యకర్తలు.



బిడ్డా మా ఓట్లు మీకే అంటూ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డితో తెలుపుతున్న మహిళలు.

### నకిలీ, గుర్తింపు పొందని పత్తి విత్తనాలు

# విక్రాయిస్తే కఠిన చర్యలు

● వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్(ఏఫ్రిల్19): విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, లూజ్ గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో విక్రాయించరాదని వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ శుక్రవారం ఒక ప్రకటన హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా అధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చెయ్యాలని, కొన్న తర్వాత రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పంట కాలం పూర్త్యైనీత వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు.గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలు, ప్యాకెట్లలో కాకుండా లూజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారంను దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాధీనం చేసుకోవడంతో పాటు, వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బాలాజీ టెంపుల్‌లో భక్తులు ఫుల్ ఏర్పాట్లు నిల్

- సంతానం లేని వారికి గరుడ ప్రసాదం పంపిణీ
- గరుడ ప్రసాదం కోసం లైన్‌లో సొమ్మసిల్లి పడిపోయిన భక్తులు
- పోలీసులకు ముందస్తు సమాచారం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు
- బాలాజీ దేవాలయానికి సుమారు రెండు లక్షల పైన భక్తులు ఉంటారని అంచనా
- దేవాలయం వద్ద కనీస సౌకర్యాలు లేక ముప్పు తిప్పలు పడ్డ భక్తులు
- కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన పోలీసులు







మొయినాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ తిరుపతిగా పిలవబడే చిలుకూరు బాలాజీ దేవాలయంలో కొన్ని ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరిగాయి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని శుక్రవారం సంతానం లేని వారికి గరుడ ప్రసాదం ఇస్తారని దాంతో సంతానం కలుగుతుందని ఆలయ నిర్వాహకులు పూజారి రంగరాజన్ ఆలయానికి వచ్చిందా భక్తులకు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారు చెప్పిన విధంగానే శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి గరుడ ప్రసాదం ఆలనిర్వాహకులు పంపిణీ చేశారు దాంతో చిలుకూరు బాలాజీ ఆలయానికి ఆలయ నిర్వాహకులు కూడా ఊహించని రీతిన భక్తులు లక్షల్లో అర్ధరాత్రి నుండే తరలివచ్చారు రోడ్లపై ట్రాఫిక్ జామ్ కావడంతో చేసేది ఏం లేక భక్తులు కిలోమీటర్ల మేర కాలినడకన ఆలయానికి చేరుకున్నారు గరుడ ప్రసాదం కోసం చిలుకూరు దేవాలయం వద్ద బారులు తీరిన భక్తులు ఉపవాసంతో ఉండడంతో పదుల సంఖ్యలో సొమ్మసిల్లి పడిపోయారు ఆలయం వద్ద తొక్కిసలాట తోపులాట జరగడంతో భక్తుల కష్టాలు వర్ణనాధితంగా ఉన్నాయని వచ్చిన భక్తులు ఆలయ నిర్వహకులపై మండిపడ్డారు ప్రసాదం కోసం లైన్లో ఉన్న గరుడ ప్రసాదం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల నుండి వచ్చిన భక్తులు ప్రసాదం కోసం లైన్లో బార్లు తీరడంతో వారికి మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులకు గురయ్యామని ఆలయ నిర్వాహకులు కనీస సౌకర్యాలు చేయకుండా భక్తులను ఇలా ఇబ్బంది పెట్టడం సరి అయింది కాదని ఆలయ నిర్వహణపై మండిపడ్డారు గత సంవత్సరం వేళల్లో భక్తులు వచ్చేవారని ఈరోజు సుమారు రెండు లక్షల పైనే భక్తులు గరుడ ప్రసాదం కోసం రావడం జరిగిందని పాలన నిర్వహకులు తెలిపారు హైదరాబాద్ బీజాపూర్ రహదారి లంగర్ హౌస్ నుండి మొదలు పెడితే చిల్కూర్ దేవాలయం వరకు రోడ్లన్నీ ట్రాఫిక్ తో కిక్కిరిసిపోయింది చిలుకూరు బాలాజీ టెంపుల్ భక్తులు అర్ధరాత్రి నుండే ప్రయాణాలు సాగించడంతో ఇతరత్రా కార్యక్రమాలకు పనులకు ఉద్యోగాలకు వెళ్లే సాదరణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు పోలీసులకు ముందస్తు సమాచారం లేకపోవడంతో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయలేక చేతులెత్తే చేయడం జరిగిందని ముందస్తు సమాచారం పోలీసులకు ఇచ్చి ఉంటే చేవెళ్ల వికారాబాద్ తాండూర్ వైపు వెళ్లే వాహనాలను దారి మళ్ళీ ఇచ్చి ఉంటే ఇంతటి ఇబ్బంది జరిగి ఉండేది కాదని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

-రేగడిఘనాపూర్‌లో పోచమ్మదేవి, నాగ, గ్రామనాభి శిల సహిత ధ్వజస్తంభ ప్రతిష్ఠ -పూజలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) :చేవెళ్ల మండలం రేగడిఘనాపూర్ గ్రామంలో పోచమ్మదేవి, నాగ, గ్రామనాభి శిల సహిత ధ్వజస్థంబ ప్రతిష్టమహోత్సవం శుక్రవారం కన్నులపండువగా నిర్వహించారు. గ్రామంలో రెండు రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొని సందడిగా మారింది. ఈ పూజ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపులసత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా అనంద్‌జీత్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామ దేవతలు గ్రామాలను రక్షిస్తాయని చెప్పారు. గ్రామాల్లో గ్రామదేవతల ప్రతిష్ట పూజలు చేయాలన్నారు. ప్రజల్లో భక్తిపారవశ్యం పెంపొందించాలన్నారు. గ్రామదేవతలను పూజించడం తరాతరాలుగా వస్తున్న ఆచారాలను వాటిని గ్రామాల్లో పాటించి గ్రామదేవతలను పూజించాలని సూచించారు. అనంతరం భక్తులకు, గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, నర్సింలు, రాంరెడ్డి, వెంకటేశంగుప్తా, జహంగీర్, మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, యువనాయకులు రఘువీర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు ఈదులపల్లి రాములు, టీయూడబ్ల్యుజె జర్నలిస్టు సంఘం జిల్లా హౌసింగ్ సోసైటి ఉపాధ్యక్షులు సిహెచ్.రాజేష్, భక్తులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరైన మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ 19 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకుల కుమార్తె, కుమారుల వివాహాలకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కుమారుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా వేడుకల్లో స్థానిక నాయకులు అభిషేక్ రెడ్డిని శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన అక్కడి ఆదీత్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిషేక్ రెడ్డి యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జె.సిద్దప్ప



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): మణికొండ మున్సిపల్ బిజెపి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన జె.సిద్దప్పని మణికొండ మున్సిపల్ బిజెపి కార్యాలయంలో ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డి. లక్ష్మీనారాయణ, మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, జిల్లా నాయకులు ఎమ్ రాఘవరెడ్డి, వేణు, సిహెచ్. ఇందిరా, కౌన్సిలర్ వందన, బి.రవికాంత్‌రె డ్డి, వెంకటాచారి, ఆనందరావు, శివరాంరెడ్డి, మధు, శివప్రసాద్‌రెడ్డి, రమణయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# రైహతాబాద్ దర్గలో ప్రత్యేకపూజలు

## మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19) : కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్ శుక్రవారం పాలమూరు ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం నెల్లూరు జిల్లా రైహతాబాద్ దర్గాలోప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి నామీనేషన్ వేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్ మాట్లాడుతూ... చల్లా వంశీచంద్‌రెడ్డి గెలపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

# సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్‌కు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 19): భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా శుక్రవారం భువనగిరి పట్టణంలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ నాయకులు రాగన్నగూడలోని పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ పార్టీ కన్వీనర్ డి.కిషన్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల రథసారధి, కార్మిక, కర్షక వారది, పేదల పెన్నిధి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను ప్రజలు ఆదరించి అభిమానించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల నాయకులు వారి రాజకీయ, వ్యాపార స్వప్రయోజనాల కోసం రోజుకో జెండా మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, ఇతర పార్టీ నాయకులు ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ధన ప్రభావంతో మత విద్వేషాలతో ప్రజల్ని మభ్యపెట్టి రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.జె ప్రకాష్ కారత్, సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఎం. సత్యనారాయణ, ఐ భాస్కర్, కొండిగారి శంకర్, ఐ కృష్ణ, కె.వెంకటకృష్ణ, జె ఆశీర్వాదం, కె అరుణ్ కుమార్, బి మాల్యాద్రి, యం.యాదయ్య, పి.శ్రీను, సాయి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో 50 సెల్ ఫోన్లను స్వాధీనం

● రికవరి అయిన సెల్‌పోన్లను

బాధితులకు అందజేసిన ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్19): జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 50 మంది భాదితులకు శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సెల్ ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఎస్పి కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్లు అత్యంత కీలక పరికరం అయ్యిందన్నారు. చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైతే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పారు. చోరికి గురి అయిన, పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల టెక్నాలజీలను ఉపయోగిస్తుందన్నారు. ప్రస్తుతం నూతనంగా సిఇఐఆర్ అప్లికేషన్ ఉపయోగించడం జరుగుతుందని వివరించారు. ఈ అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైనా అట్టి చరవాణిలను వెతికి పట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న, పడిపోయిన, మార్కెట్లలో దొంగతనం చేసిన, ఇతర విధంగా పోగొట్టుకొని సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేసిన సుమారు 8 లక్షల 36 వేల రూపాయల విలువ గల 50 సెల్ ఫోన్లను సీసీఎస్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వికారాబాద్ సబ్ డివిజన్ నుండి 21, పరిగి సబ్



బాధితులకు సెల్‌పోన్లు అందజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.

డివిజన్ నుండి 19, తాండూర్ సబ్ డివిజన్ నుండి 10 స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్న, ఎవరైనా కొట్టేసిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేసి పోలీస్ అధికారులకు తెలుపాలన్నారు. 50 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా,ఎస్ఐలు జయశంకర్, కృష్ణయ్య, సిబ్బంది గోవింద్, సత్తయ్య గౌడ్, అంజప్ప, అలిమోద్దీన్, రాఘువేందర్ రెడ్డి, రవీందర్, రామకృష్ణలను అభినందనలు తెలియజేస్తూ రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలన


ప్రిన్సిపాల్ బలరాంతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలించారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బలరాంతో కలిసి పరిశీలించారు. మే 13న జరిగే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు కోసం అధికారులతో మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● బిఆర్ఎస్ పార్టీలోకి రావడానికి మళ్ళీ ఎంతో మంది సిద్ధంగా ఉన్నారు ● వెళ్లిన వారికి, ఉన్న వారికి అక్కడ నో రెస్పాన్స్ ● పార్టీ బలాన్ని మళ్ళీ పెంచుకుందాం... విజయాన్ని సాదిద్దాం ● తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి


సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు.

తాండూరు,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19):పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అత్యధిక మెజార్టీని సాధించుకొని గెలుపించుకుందామని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన గెలుపుకోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అని ఆయన అన్నారు.తాండూరు పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం నాడు తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్‌లోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నేతలతో మండలాల వారిగా ఎన్నికల గురించి చర్చించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.... తాండూరు ప్రాంతంలోని కొందరు బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నేతలు కాంగ్రెస్


ముఖ్య నేతల సమావేశంలోలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్.

పార్టీ లోకి వెళ్ళారని మరికొందరు తటస్థంగా ఉన్నారని వారు ఇప్పుడు పార్టీలోకి వస్తామని కోరుతున్నారని పైలెట్ అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పార్టీలోకి వస్తామని అడుగుతున్నారని వారిని చేర్చకుందామా అని అభిప్రాయాలు అడిగారు.అలాంటి వారిని చేర్చుకుందం కానీ పార్టీనీ మోసం చేసి వెళ్లిన వారిని వద్దు అని తేల్చి చెప్పారు.మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని అన్నారు.బీజేపీ పార్టీ పట్ల యువకులు, మహిళలు మొగ్గు చూపకుండా అడ్డుకట్ట వేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి చాలా తప్పు చేశామని ఇప్పుడు అందరూ అంటున్నారని ఆయన అన్నారు. ఎవరినీ గుర్తు పట్టాని బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా.. మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి లను దూరం పెట్టీ బీసీ ముద్దు బిడ్డఐన కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకోవాలని అన్నారు.తాండూరు ప్రాంతం లో ఎంతో అభివృద్ధి సాధించాయని ఆయన గుర్తు చేశారు.జిల్లా లైబ్రెరీ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలువబోతున్నారని అన్నారు.ఇక్కడ రెండు సార్లు రెడ్డిలు పాలన చేశారని ఇప్పుడు బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలని రాజు గౌడ్ కోరారు.ఈ సమావేశంలో తాండూరు టౌన్ తో పాటు వివిధ మండలాల కు చెందిన నేతలు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు


పెద్దనందిగామలో ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ మండలంలోని పెద్దనందిగామలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీని అందించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు చేయి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేశ్, వెంకటేశ్, చెన్‌బసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ జట్టులో చోటు సంపాదించాలి

● క్రికెట్ క్రీడాకారిణి కావ్యశ్రీకి ప్రోత్సాహకం అందజేసిన బైటింటి ఈశ్వర్ రెడ్డి


క్రీడాకారిని కావ్యశ్రీ కి నగదును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): తన నైపుణ్యంతో రాష్ట్ర జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రికెట్ 4 అకాడమిలో శిక్షణకు ఎంపికైన క్రికెట్ క్రీడాకారిణి కావ్యశ్రీ అంతర్జాతీయ జట్టులో చోటు సంపాదించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3 వ డివిజన్ పరిధిలోని సాయిఐశ్వర్య కాలనీకి చెందిన గుగులోతు కావ్యశ్రీ బీసీసీఐకి చెందిన నేషనల్ క్రికెట్ అకాడమీకి ఎంపికైన నేపథ్యంలో శుక్రవారం నాయకుడు ఈశ్వర్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్ళి రూ.. పది వేల ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే క్రికెట్ క్రీడపై ఆసక్తి కనబరుస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయి టోర్నమెంట్లలో తన ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి శిక్షణ (ఎన్సీఎ)కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిల్లల ఆసక్తిని బట్టి తల్లిదండ్రులు వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించడం అవసరమన్నారు. ఈ సందర్భంగా కావ్యశ్రీ తల్లిదండ్రులను ఆయన అభినందిస్తూ పిల్లల మనోగతాలను అర్థం చేసుకుని వారికి ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించడంతో పాటు పూర్తి సహకారం అందించడం వల్లే కావ్యశ్రీ ఈ స్థాయికి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ నాయకులు వనంపల్లి గోపాల్ రెడ్డి, మోతె శ్రీనాథ్ రెడ్డి, వెంకటేశ్వర రావు, మందాడి హన్మంత రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు

★ వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 19): తాండూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శుక్రవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్, చెంగోల్ గ్రామాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించి నీటి సరఫరా ప్రణాళికను తెలుసుకున్నారు. తాండూర్‌లోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత తాగు నీటి సరఫరా చేయాలన్నారు. ఇంట్రా విలేజ్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎల్‌డీఎఫ్ నిధులు నుంచి ఖర్చు చేయాలని చెప్పారు. తాగు నీటి సమస్యపై ఎవరు ఫోన్ చేసినా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని డాక్రా గ్రూప్ వివోలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఓ జయసుధ,


వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్‌రాహుల్ శర్మ

ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపిఓ రతన్ సింగ్, ఆర్డబ్ల్యూఎసిడిఈ రమేష్, పిఆర్‌డిఈ వెంకట్రావు, ఏఈలు సాయి ప్రణీత్, ప్రతిభ,పంచాయతీ కార్యదర్శి,ఫక్రుజి గౌతాపూర్, డి రవి చెంగల్, ప్రధానోపాధ్యాయులు ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) :ఎండాకాలంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్ అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశావర్కర్, నర్సులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎండాకాలంలో హోటల్ భోజనాలకు దూరంగా ఉండాలన్నారు. తాజా కాయగూరలు, ఆకుకూరలతో కూడిన శాఖహార భోజనం చేయాలన్నారు.ఆహారం తెలికగా తీసుకుని, ఎక్కువగా ద్రవ పదార్థాలు, పండ్లు, రాగిజావా, అంబలి, కొబ్బరి బొండాలు, ఖర్బుజా, తాటిముంజాలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11గంటల నుంచి 4గంటల వరకు బయట తిరగకూడదన్నారు. తెలికపాటి కాటాన్ వస్త్రాలు ధరించాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశాలకు తీసుకెళ్లి బట్టలు తీసి చల్లని నీటితో శరీరాన్ని తుడుచాలన్నారు. ఓఆర్ఎస్ ద్రవాణం, బత్తాయి, ధనిమ్మ, నిమ్మరసం, చెరకు పాలు వంటి తాగించి దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు.అదేవిధంగా ఏప్రిల్ 25నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ సంప్లమెంటరీ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# పేదింటి యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన దండెం రాంరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ 19 : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన మారగోని శోభ-లక్ష్మయ్య దంపతుల కుమార్తె దివ్య వివాహానికి క్రీ.శే దండెం యాదమ్మ నారాయణ రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, ఫౌండర్ దండెం రాంరెడ్డి శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సహాయం యువతి తల్లిదండ్రులకు అందజేశారు. యువతి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా వారు దండెం రాంరెడ్డిని సంప్రదించారు. దీంతో స్పందించిన ఆయన తమ ఛారిటబుల్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసి ఆపన్న హస్తంతో మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా దండెం మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి పేదింటి యువతుల వివాహాలకు తమ వంతు సహాయంగా నగదు అందజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే పేదింటి విద్యార్థుల విద్యాభ్యాసాలకు, ప్రాణాప్రాయస్థితిలో ఉన్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక తోడ్పాటును అందజేస్తూ అండగా నిలస్తున్నామన్నారు. తమ ఛారిటబుల్ ద్వారా మరిన్ని సేలను పేద ప్రజలకు అందిస్తామన్నారు. కాగా యువతి వివాహానికి అడగగానే ఆర్థిక సహాయం అందచేసిన దండెం రాంరెడ్డికి దివ్య తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అంతటి క్రాంతి గౌడ్, కరిమల శ్రీనివాస్, కరిమల శివప్రసాద్, కాంటేకార్ రాహుల్ పాల్గొన్నారు.



# నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే, టిపిసిసి అధికార ప్రతినిధి, ముఖ్యనేతలు - కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్నిగ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులంతా హాజరై విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19):

మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో శనవారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే క సిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి అధికార ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశ వివరాలను శుక్రవారం ఆయన వెల్లడిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాపాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి చేపట్టవలిసిన చర్యలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వివరించారు. ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కమిటీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ కమిటీలు సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సామాగ్రిని సంరక్షించాలి

**రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గాలయ్య ఈలిటం**

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ఈ నెల 24 వ తేదీ నుంచి ఇవ్వనుండటంతో పాఠశాల పరిసరాలను కాపాడేందుకు ఒక వాచ్‌మెన్‌ను నియమించాలని రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గాలయ్య ఈలిటం అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సెలవులు ప్రకటించి పాఠశాలను మూసివేస్తే పాఠశాలల్లో విలువైన ఫర్నీచర్, సామాగ్రి దొంగలపాలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ గతేడాది మన ఊరు మన బడికార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి లక్షల రూపాయలు కేటా యించిందన్నారు. ఫర్నీచర్ , విలువైన టీవీ ప్యానల్స్‌ను, డిజిటల్ తరగతుల నిర్వాహణ కోసం విలువైన డిజిటల్ మెటీరియల్‌ను సోలార్ ప్లాంట్స్‌ను, ప్రతి తరగతి గదిలో విద్యార్థుల కోసం ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, మరమ్మతులలో భాగంగా కల్ వేయించడం, విద్యార్థుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వాటి నిర్వాహణ నిమిత్తం వాటర్ సంపుల పైపులైన్లు, నల్లాల ఏర్పాటు, కిచెన్ షెడ్లు వంటి వాటిని ప్రతి పాఠశాలకు ఏర్పాటు చేయించారన్నారు. అయితే పాఠశాలలకు సెలవులు మంజూరెన తరువాత పాఠశాలలో సదరు సామాన్ పోయే ప్రమాదం ఉందన్నారు. కావున పాఠశాలలు మూతపడడానికి ముందే వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.



# చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలి





శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 20).... చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని టిటిడి బోర్డు సభ్యురాలు, ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో శుక్రవారం ఆమె చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి కి మరోసారి అవకాశం కల్పించాలని ఆమె ప్రజలను కోరారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని అన్నారు. చేవెళ్ల అభివృాఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, టి పి సి సి కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్ ,మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎజాస్, మండల, మున్సిపల్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా విశ్వనాథ్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్19): భారతీయ జనతా పార్టీ బీజేవైఎం యువ మోర్చా కార్యదర్శిగా బడంగ్ పేట్ కార్పొరేషన్ మాడిపల్లికి విశ్వనాథ్ గౌడ్ నియమి తులయ్యారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ గౌడ్ మాట్లాడుతూ.నమ్మకంతో బిజెపి రంగారెడ్డి జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా నియమిం చినందుకు, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి,బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్,రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మహేందర్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు టి యాదిష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : భవానీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బండ్లగూడజాగీర్ దగ్గర ఉన్న కాళీమందిర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు ట్రస్ట్ ఫౌండర్ మైలవరకు భవానీ సానిటరీ నాప్కిన్స్ అందజేశారు. పిరియడ్స్ సమయంలో పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

# సమన్వయ కమిటీలతో బిఆర్ఎస్ పార్టీలో నూతనోత్తేజం

● పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి
● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి



సమన్వయ కమిటీ సభ్యుల సమావేశంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): బిఆర్ఎస్ నూతన సమన్వయ కమిటీల ఏర్పాటు తో పార్టీలో నూతనోత్తేజంతో పార్టీ మరింత బలపడుతుందని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 2వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనిసమగ్రంగా చర్చించి నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షుడిగా పగడాల బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ కూరెళ్ళ, కోశాధికారి పెద్ది గిరీష్ శ్రీ వాస్తవ, ఉపాధ్యక్షులు దంతూరి నర్సయ్య, కానుగంటి గంగులు, మేకల రాజు, సహాయ కార్యదర్శి ఆరుట్ల నవీన్ కుమార్ రెడ్డి, సలహాదారులుగా బండారి మల్లేష్, విష్ణుదాస్ రాధా కిషన్ రావు, శ్రీ రామోజు శంకరా చారి, చాడా సురేందర్ రెడ్డి, దిండిగల పురుషోత్తం, అంజయ్య యూత్ ప్రెసిడెంట్ లాకావత్ కిరణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ గౌడ్, జనరల్ సెక్రెటరీ, శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ధరవత్ రాజా, జాయింట్ సెక్రెటరీ కానుగంటి అశోక్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల ఆనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జోగి రెడ్డి తదితరులు నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని సూచించారు.



# సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు

● అందరూ అలర్ట్‌గా ఉండాలి
● ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి వెల్లడి



సమన్వయ సమావేశంలొ అధికారులు.

తాండూరు, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తాండూరు సెగ్మెంట్ ప్రాంతంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తాండూరు సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాస్ రావు, తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి లు పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో శుక్రవారం నాడు ఎన్నికల సిబ్బంది తో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ....

వేసవి కాలం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పని సరిగా మంచి నీరు ఏర్పాటు చేయాలి అని అన్నారు.నూతనంగా ఎనిమిది పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డిమాట్లాడుతూ .....సమస్యాత్మక ,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎఫ్. ఎస్. టి. ఎస్ ఎస్ టి. వి వి టి. టిం లు అన్నీ క్షేత్ర స్థాయిలో 24గంటలు పనిచేస్తున్నాయి అని పోలీస్ సిబ్బంది వారితో సమన్వయం చేసుకొని ప్రతి వాహనాన్ని పరిశీలించి డబ్బులు, అక్రమ మద్యం రాకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు తారాసింగ్, మునిరొద్దిన్, కిషన్, వెంకటేష్, సిఐ లు అశోక్, సంతోష్ కుమార్, తో పాటు వివిధ మండలాల ఎస్ ఐ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిజెపి ప్రచారం

● చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురవేస్తాం ● మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి ● బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా కుల్కచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ బూత్ నంబర్ 155 లో మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, డాక్టర్ కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో యువత గ్రామంలో ముందుండి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని చెప్పారు. అదేవిధంగా గత పది సంవత్సరాల నుండి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో విద్య వైద్య పరంగా, అదేవిధంగా నిరుపేద అనాథలకు దివ్యాంగులకు చేయూత అందిస్తున్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకున్నా ఇక్కడి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు పెంచడం, ఉజ్వల గ్యాస్ యోజన కింద ఉచిత సిలిండర్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద సంవత్సరానికి 6000 రూపాయలు అందించడం జరుగుతుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, కులకచర్ల మండలం ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు, పాశం నరసింహారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, మండల కోశాధికారి కాటానిపల్లి మహిపాల్, మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి,కామన్ పల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పోశయ్య,ముసలి తిరుపతయ్య, చిల్ల కృష్ణయ్య, ఇప్పపల్లి శ్రీనివాసులు, చిల్ల పెద్ద అంజియ్య, కొత్త హరి, సున్నల దస్తయ్య, ఇప్పపల్లి గోపాల్, ముసలి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు.

# యూపీఎస్సీలో సత్తా చాటిన అష్ఫాక్‌ను అభినందించిన మొహమ్మద్ చాంద్ పాషా



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19): జిల్లాకు సంబంధించిన గొట్లప ల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ అష్ఫాక్ ఆలిండియా లెవల్‌లో 770వ ర్యాంకు సాధించి జిల్లాకు మంచి పేరు ఖ్యాతిని తీసుకొని సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ మొహమ్మద్ చాంద్ పాషా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రాంతంలో పుట్టి జిల్లా ఖ్యాతిని ఇండియా లెవెల్‌లో గొప్ప పేరు తీసుకొచ్చిన మొహమ్మద్ అష్ఫాక్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. పట్టుదల సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చునని మొహమ్మద్ అష్ఫాక్ నిరూపించడని అన్నారు. పట్టుదలతో చదివి సివిల్స్ లో ర్యాంకు సాధించిన మొహమ్మద్ అష్ఫాక్ జిల్లాతో పాటు తల్లి దండ్రులకు కూడా మంచి పేరు తీసుకొని వచ్చాడని వారి తల్లి దండ్రులు చేసిన కృషి ఎంతో గొప్పదని పేదింటిలో పుట్టి పెద్దకొలువు సాధించిన మొహమ్మద్ అష్ఫాక్ శుభాకాంక్షలు తెలిపారు.

# నవాబుపేటలో పోలీసుల తనిఖీల్లో కోటి 5లక్షల నగదు పట్టివేత


● వివరాలు మొమిన్‌పేట్ సీఐ ఎం.ఆంజనేయులు



తనిఖీల్లో పట్టుబడిన నగదును చూపిస్తున్న సీఐ,ఎస్ఐ.

నవాబుపేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్19): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారీగా నగదును పట్టుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా, నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. మోమిన్‌పేట సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం..... శుక్రవారం నవాబుపేట ఎస్ఐ భరత్ భూషణ్ వాహనాల తనిఖీలు చేపడుతుండగా మోకిల నుండి నవాబుపేటకు వస్తున్న మరుగు రవీందర్ రావుకు చెందిన టీఎస్ 09ఈక్యూ 0004 నెంబర్ గల ఈనోవా కారులో రూ. కోటి 5 లక్షలను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనందున భారీ మొత్తంలో నగదు పట్టుబడడంతో వాటిని ఐటీ అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు రూ. 50 వేలకు నుంచి డబ్బులను తీసుకు వెళ్ళవద్దని అన్నారు. ఒకవేళ నగదు తీసుకెళితే తగిన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల ఆ నగదును సీజ్ చేసి సంబంధిత శాఖ అధికారులకు అప్పగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ధ్వజస్తంభం, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం



పూడూర్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సతీష్ చంద్ర వాలే వెంకటేష్ రవీందర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో అతి పురాతన అభయాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయ నిర్మాణానికి ఎన్నారై సతీష్ చంద్ర వాలే ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గట్టుపల్లి గ్రామంలో ధ్వజస్తంభం బొడ్రాయి విగ్రహాల ప్రాణ ప్రతిష్ట చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదయ్య, అంజయ్య, నర్సింలు, కృష్ణ, చిన్నప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన మహ్మద్ అస్థాక్

# సివిల్ సర్వీస్‌కు ఎంపిక కావడం అభినందనీయం

- ప్రతి విద్యార్థి సివిల్ సర్వీస్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి
- సివిల్ సర్వీస్ ర్యాంకర్ మహమ్మద్ ఆస్థాక్‌కు విడిడిఎఫ్,ఎన్ఎస్‌ఫి ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన ఆస్థాక్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, విడిడిఎఫ్,ఎన్ఎస్‌పి ట్రస్టు సభ్యులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్19)ఃమట్టిలో మాణిక్యాలు ఉంటాయనడానికి వికారాబాద్ జిల్లా నుండి సివిల్ సర్వీసెస్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన మారుమూల గ్రామాల విద్యార్థులే నిదర్శనమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో సివిల్ సర్వీసెస్‌లో జిల్లా నుండి ఉత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం (విడిడిఎఫ్), ఎన్‌ఎస్‌ఫి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఆస్థాక్ (770) ను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, విడిడిఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్, పలువురు విడిడిఎఫ్ ప్రతినిధులు శాలువా, మెమెంటో, పూలమాలచే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆస్థాక్ తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్,విడిడిఎఫ్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరి తల్లిదండ్రులకు, సమా జానికి సేవ చేయాలని ఆస్థాక్ కు తెలిపారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా నుండి ఒకప్పుడు ఉస్మానియా యూనివర్శిటీలో పీజీ ర్యాంకు వస్తేనే సంబరపడేవారని, ఇప్పుడు సివిల్ సర్వీసెస్, గ్రూప్- ఎ,ఎఎ,ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఎం లాంటి ప్రముఖ కోర్సు లలో కూడా వికారాబాద్ జిల్లా విద్యార్థు లు సీట్లు,ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. వికారాబాద్ ప్రముఖ ఎడ్యుకేషనల్ హబ్ గా ,ప్రతిభావంతులను అందజేసే ప్రాంతంగా వికారాబాద్ అభివృద్ధి సాధించాలని విడిడిఎఫ్ ఆశిస్తుందని అన్నారు. ఉత్తమ ర్యాంకులు, సీట్లు సాదించిన వారిని విడిడిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తు జిల్లా విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇస్తూ, జిల్లా నుండి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సాదించేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లా నుండి భారీ సంఖ్యలో( 49) ఎస్ఐ లుగా ఎంపి కైన అభ్యర్థులను విడిడిఎఫ్ ఘనంగా సన్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిడిఎఫ్ ప్రతినిధులు మారుతీ, తిరుపతిరెడ్డి, ఫకృద్దీన్, మానిక్ రెడ్డి, కేదార్‌నాథ్, సుజిత్ మఠంలా, ఆస్థాక్ తల్లిదండ్రులు మహమ్మద్ జాఫర్,రిజ్వాన్ బేగం, పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### అవగాహన కార్యక్రమంలో డిఆర్డిఒ శ్రీలత




కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డి ఆర్ డి ఓ శ్రీలత అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగోలి, మానవహారం తదితర కార్యక్రమాలు నిర్వహించి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, మన తలరాతలను మార్చుకునే సాధనమని ప్రతినిధులు అన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటును అమ్ముకోవద్దని, నచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడడం ప్రతీ పౌరుడి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్, ఏపీఎం కవిత ,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.కవిత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19):

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శుక్రవారం జిల్లెల గూడ ఎస్ వై ఆర్ కన్వేన్షన్ హాల్లో జరిగిన వివాహన్నీకీ అతిథులందరూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వెంకటాపురం మాజీ సర్పంచ్ బోర్ర జగన్ రెడ్డి అన్న కుమారుడు శ్రీరామ్ రెడ్డి అనూషల వివాహన్నీ కి హాజరై నూతన వధూవరులను మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఆశీర్వదించారు.

# మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19): అవినీతి మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు మహేశ్వరం నియోజక వర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.... ధర్మం కోసం దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న పోరాటం చూస్తుంటే అవినీతి స్కాముల కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మాత్రం దేశాన్ని విభజించి పాలించేందుకు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర దక్షిణ దేశం అటు కాంగ్రెస్ వివిధ సిద్ధాంతంతో తెలంగాణ సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఉనికి కోల్పోతున్నందున్న హస్తం పార్టీకి ఓట్లు మళ్లేల ఓ వర్గాన్ని మాజీ సీఎం కేసీఆర్ రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోడీని ఇక్కడ కొండాను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని భారీ మెజార్టీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి చారి, జిఎస్ గాజుల మధు, సోమేశ్వర్, సీనియర్ నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, సూల ప్రభాకర్, యాదగిరి యాదవ్, నాగరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జె.డి కుమార్, గోలి శ్రీనివాస్, ప్రదీప్, రమేష్ ముదిరాజ్, చిల్లంపల్లి రాజశేఖర్, రాఘవేందర్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, తులసి ముఖేష్, కాశిరాం యాదవ్, నగేష్, గోలి దినేష్, బిజెపి బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టావలసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలి

- టెలికాన్ఫరెన్సులో

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్19)ఃఅమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఈఓ, ఎంపిడిఓ, ఎఈలతో ఆయన టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టావల్సిన నిర్మాణ పనులు రెండు రోజులలో గ్రౌండ్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు.ఏ స్కూల్‌లో ఏ ఏ పనులు చేయాల్సి ఉన్నవి , స్కూల్స్ అన్ని పరిశీలించి, స్కూల్స్‌లో ఫ్యాన్స్, తలుపులు, కిటికీలు, టైలెట్స్, కాంపౌండ్ వాల్స్ పిల్లలకు అవసరమున్న అన్ని సౌకర్యాలు కలిపించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజురైన నిధులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు మరియు ఇ జి ఎస్ ,పంచాయతి రాజ్ ఎస్ ఈ. డిఇలు,ఎఇలు ఇప్పటివరకు గుర్తించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్య లు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు నిర్మాణ ,అదనపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు ప్రారంభించాలని,స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకుంటూ నాణ్యత తో కూడిన పనులు పూర్తి చేయించాలని అన్నారు. అన్ని మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలోని జడ్పీ హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు, అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్‌లోకి రావాలని, ఇఇలు, డిఇలు పాఠశాలలో కాంపౌండ్ వాల్, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలపై వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డిఈఓ రేణుకాదేవి,డిఆర్‌డిఎ శ్రీనివాస్,డిపిఓ జయసుధ, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అన్ని మండలాల డి ఇ లు, ఏఇలు, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి

# జీవిత ఖైదు, రూ 50 వేలు జరిమానా

- వికారాబాద్ జిల్లా ఎస్పి కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్19)ః 2013 సంవత్సరంలో కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య నేరంలో నిందితునికి శుక్రవారం జీవిత ఖైదుతో పాటు 50,000 రూపాయల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి కె.సుదర్శన్ తీర్పు ఇచ్చిన్నట్లు జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 20.02.2013 రోజున తన స్వంత చిన్నమ్మ (మృతురాలు వడ్డె శ్యామలమ్మ ) కరణ్ కోట్ గ్రామం లోని తన స్వంత ఇంట్లో ఉండగా తనకు వరసకు తమ్ముడైనా (నిందితుడు ) మంచిర్యాల లింగప్ప తండ్రి రామస్వామి తన ఇంట్లోకి రాగా, మృతురాలు నిందితుడిని (లింగప్ప )ను తన దగ్గర నుండి రెండు సంవత్సరాల క్రితం తీసుకున్న తులంన్నర బంగారం, 30,000 రూపాయలు ఇవ్వమని అడగగా నిందితుడు మృతురాలిపైన కిరోసిన్ నూనె పోసి పుల్ల గీసి అంటించి చంపడానికి ప్రయత్నం చేసినాడని చెప్పారు. ఆమెకి కాలిన గాయాలు అవడం వలన చికిత్స నిమిత్తం తాండూర్ హాస్పిటల్ అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తీసుకోని వెళ్లగా అక్కడ చనిపోయిందని వడ్డె దాసు అనే వ్యక్తి ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కరణ్ కోట్ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం అప్పటి కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించారు. వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్ కె. సుదర్శన్ శుక్రవారం నిందితుడు మంచిర్యాల లింగప్ప (39)ను జీవిత ఖైదు తోపాటు 50,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన మొదటి ఐఓ అప్పటి కరణ్ కోట్ ఎస్ఐ శ్రీనివాస్, రెండవ ఐఓ శ్రీనివాస్, ప్రస్తుత ఎస్ఐ విట్టల్ రెడ్డి, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. అశోక్, అదనపు పీపీలు నారాయణ్ గౌడ్, రవి కుమార్, సిడిఓలు షేక్ సలీం పాషా, గోపాల్, బ్రీఫింగ్ ఆఫీసర్ రాంబాబు, కోర్ట్ లైయసన్ ఆఫీసర్ వీరన్నలను అభినందించినట్లు చెప్పారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

● పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



మహావీర్ బ్యాంక్ ను ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్దానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ బ్యాంక్ శాఖ ను శుక్రవారం నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్బంగా బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ మహావీర్ బ్యాంక్ సేవలు 25 సంవత్సరాల క్రితం 1999లో ప్రారంభమైందని ఇప్పుడు 8 శాఖలకు విస్తరించిందని అందులో పీర్జాదిగూడలో 7వ శాఖను ప్రారంభించామని, తదుపరి నెలలో మేడ్చల్‌లో 8వ శాఖ ప్రారంభం కానుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 4 శాఖలను ఏర్పాటు చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

ఇక్కడ అన్ని రకాల సేవలు ఖాతా, బిసినెస్ ఖాతాలు, స్థిర డిపాజిట్లు మరియు హోమ్ లోన్, బిజినెస్ లోన్, గోల్డ్ లోన్, వెహికల్ ఫైనాన్స్, ఓడి మొదలైన అన్ని రకాల లోన్‌లతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారి, సీనియర్ వైస్ చైర్మన్ హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్ మహావీర్‌చంద్ కొఠారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి రాములోరి ఆదాయం హుండీ లెక్కింపు

● జుంటుపల్లి శ్రీరామనవమి ఉత్సవాల జాతర ముగింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

యాలాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19)ః మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి జాతర ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. జాతర ముగింపు సందర్భంగా శుక్రవారం ఆలయ అర్చకులు వదిరాజ్ జోషి శ్రీరామచంద్రమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి రామాలయం హుండీ ఆదాయం లెక్కింపు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపును శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఆలయం హుండీలను ఆలయ మేనేజర్ బాల్ రాజ్,జే హన్మంత్ రావు సమక్షంలో లెక్కించారు. ఇందులో ఉన్న కానుకలు నగదును ఆలయ సిబ్బందితో కలిసి లెక్కించారు. 4 రోజుల హుండీ లెక్కింపు శుక్రవారం చేపట్టారు. నాలుగు రోజులకు గాను హుండీలను లెక్కించగా హుండీ 3,14,392, టెంకాయల వేలం రూ 1,8,3500, లడ్డు పులిహోర రూ1,8,5500 మొత్తం రూ. 6,83,393 ఆలయ మేనేజర్ బాల్ రాజ్,జే,హన్మంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి శేఖర్ గౌడ్,అర్చకులు కృష్ణరావు, శ్రీరామలింగేశ్వర స్వామి అర్చకులు జంగం రాజు స్వామి, ఆలయ చేర్మెన్ జే హన్మంత్ రావు, ఆనంద్ రావు,జంగం నాగేంద్రయ్య,నాగిరెడ్డి,కృష్ణ రెడ్డి, భీములు, రామయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఈదురు గాలి బీభత్సవంతో రైతులకు తీవ్ర నష్టం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19)ః వికారాబాద్ మండల పరిధిలో గురువారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పలువురు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వికారాబాద్ మండలం పులుసు మామిడి, సిద్ధులూర్ గ్రామాలలో పంటలు నీలమట్టం కాగా, కోళ్ల ఫారాలు కూలిపోయాయి. సిద్దులుర్ మునగల్ రెవెన్యూ పరిధిలో ఉన్న కొత్త కాపు అనంతరెడ్డి (పులుసు మామిడి గ్రామం) కోళ్ల ఫారం ఈదురుగాళ్లకు కూలిపోవడంతో ఆస్తి నష్టం జరిగిందని రైతు అనంత్ రెడ్డి తెలిపారు. ఎంతో కష్టపడి పెట్టు కున్న కోళ్ల ఫారం కూలిపోవడంతో రైతు కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దానితో పాటు గ్రామంలో రైతుల పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. పంటనష్టం జరిగిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# వివాహల్లో పాల్గొన్న మహమ్మాదాబాద్ సొసైటీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి



దోమ,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య ఏకైక కుమారుడు చాపల నవీన్ కుమార్ వివాహ వేడుకలు ఎస్జి గార్డెన్స్ లో నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహమ్మాదాబాద్ సొసైటీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి,దిర్సంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, వెంకట్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, రాఘవేందర్ రావు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో రెండో రోజు 6 నామినేషన్‌లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19)ః మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి రెండవ రోజు ఆరు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. శుక్రవారం ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్లు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతం పోట్రూ ఓ ప్రకటనలో తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా ఓరుగంటి వెంకటేశ్వర్లు, పెండ్యాల సాయి వరప్రసాద్, రాజేష్ మిశ్రా శివ్, చలిక చంద్ర శేఖర్, ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, కుడుపూడి వి వి ఎస్ నారాయణ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

కాగా తొలి రోజు ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేయగా వీరిలో ఇద్దరు రెండు సెట్లు దాఖలు చేశారు. దీంతో రెండు తొజుల్లో మొత్తం 15 నామినేషన్ లు దాఖలు అయ్యాయి.

# ప్రతి నిమిషం బిజెపి గెలుపుకోసం ప్రచారం

నాగారం 10వ వార్డులో ప్రచారం నిర్వహించిన చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్:మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శక్తివంచన కృషి చేస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో చైర్మన్ పర్యటిస్తూ కమలం గుర్తుకు ఓటువేయలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం నాగారం 10వ వార్డులో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి చంద్రా రెడ్డి ఇంటింటికి ఈటెల రాజేందర్ గెలుపుకోసం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో కమలం పార్టీ బిజెపికి తిరుగేలేదన్నారు. ఈటెల గెలుపు పక్క అని ఓటర్లందరు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారని అన్నారు. నాగారం మునిసిపల్ ప్రెసిడెంట్ వేణు, జంగారెడ్డి వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, అకాల సురేష్, కిషోర్ పలువురు పాల్గొన్నారు.



# ఈటెల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



కీసర, మేజర్ న్యూస్(ఏప్రిల్,19):

కీసర మండలంలో వివిధ గ్రామాలలో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ని గెలిపించాలని బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం ప్రచారం లో భాగంగా చీర్యాల గ్రామంలో ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకు, మద్దతుగా ప్రచారంలో బోడ శ్రీనివాస రావు, జిల్లాల తిరుమల రెడ్డి, ఏలూరి సత్యనారాయణ, బర్లపాటి ఆంజనేయులు,కోల మల్లేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి రామకృష్ణ గౌడ్, బర్లపాటి విజయ్ మరియు బర్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా అక్బర్ పాషా ఎన్నిక



కీసర, మేజర్ న్యూస్:నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అక్బర్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శుక్రవారం నాగారం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ కార్యవర్గం అక్బర్ పాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అక్బర్ పాష మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి పూర్తిస్థాయి న్యాయం చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం తన శక్తి వంచన పార్టీకి పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, బధనపురం శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గోన్నారు.

# ఆ మూల మలుపుతో ప్రమాదమే....!



## ఒకే నెలలో రెండు కారు ప్రమాదాలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్19):రహదారులపై ప్రయాణం సాఫీగా సాగాలి.ఏ ఇబ్బంది లేకుండా గమ్యస్థానానికి చేరుకోవాలి.సగటు ప్రయాణికుడు కోరుకునేది ఇదే.శంషాబాద్ నుండి మామిడిపల్లి వివేకానంద చౌరస్తాకు వచ్చే మూలమలపు ప్రమాదకరంగా ఉంది.ఏమాత్రం ఆది మరిచిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి వివేకానంద చౌరస్తా నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు డబుల్ రోడ్డును వేశారు.ఎయిర్ పోర్ట్ నుండి మామిడిపల్లికి వచ్చే దారిలో మూల మలుపు ఉంది దానికి తోడు స్పీడ్ బ్రేకర్లు మూలమలుపులో ఉండడం వలన ప్రమాదాలకు అడ్డగా మారుతుంది.గత రెండు వారాల క్రితం శంషాబాద్ నుండి మామిడిపల్లికి ఎర్టిగా కారులో వస్తున్న వ్యక్తులు మామిడిపల్లి వివేకానంద చౌరస్తా సమీపంలో ఉన్న మూల మలుపు వద్దకు రాగానే స్టీరింగ్ కంట్రోల్ తప్పి ప్రమాదవశాత్తు గోడను ఢీకొట్టారు.ఆ ఘటన మరవకముందే మరల గత రాత్రి డస్టర్ కారులో ప్రయాణించే వ్యక్తి అదే మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు గోడని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా గాయాలతో బయటపడ్డారు.ఇలా రెండు ఘటనలు జరగడంతో ఆ మూలమలుపు ఎంత ప్రమాదంగా ఉందో గ్రహించాలంటున్నారు స్థానికులు.అయితే ఈ ప్రమాదాలకు అతివేగం దానికి తోడు మూలమలుపు కావడమే కారణమంట్టున్నారు.అధికారులు వెంటనే స్పందించి మామిడిపల్లి నుండి శంషాబాద్ వెళ్లే రోడ్డులో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అక్కడి ప్రజలు.

# 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రకటించిన షివ్ నాడర్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : షివ్ నాడర్ ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్, ఢిల్లీ-ఎన్సీఆర్ అడ్మిషన్ ప్రక్రియ, సంస్థ అందించే పరిశోధనా -ఆధారిత కోర్స్ లు ప్లేస్మెంట్స్ తో దాని ట్రాక్ రికార్డ్ గురించి శుక్రవారం హైదరాబాద్ లోని మీడియా సమావేశం నిర్వహించింది. 2024-25 కోసం తన నాలుగు స్కూల్స్ అనగా ఇంజనీరింగ్, నేచురల్ సైన్సెస్, మేనేజ్మెంట్ ఎంటర్ ప్రిన్యుర్ షిప్, హ్యూమానిటీస్ సోషల్ సైన్సెస్ లో 17అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంస్ కు యూనివర్శిటీ ప్రస్తుతం దరఖాస్తులను ఆమోదిస్తోంది.

యూనివర్శిటీ పరిశోధనా-విస్తృఎతి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం విలువలు, నైతికత నాయకత్వం పై ఆధారపడిన బహుళ విభాగాల విధానం ద్వారా అంతర్జాతీయ దృఎక్పధాలను కేటాయిస్తోంది. ఆధునిక సదుపాయాలతో కూడిన 150 ల్యాబ్స్ కు వేదికగా నిలిచిన, అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంస్ వృఎద్ధి చెందుతున్న దృఎశ్యం లో వర్ధిల్లడానికి నైపుణ్యతతో విద్యార్థులకు సాధికారత కల్పిస్తోంది. భారతదేశం,విదేశాల్లోని ఉత్తమమైన విశ్వవిద్యాలయాలకు చెందిన బోధనా సిబ్బందిచే విద్యార్థులకు పరిశోధన, కీలకమైన ఆలోచనా విధానంలో అందచేసిన దృఎఢమైన వునాది వారిని అంతర్జాతీయంగా పోటీయుత ప్రతిభ కలిగిన వారిగా నిలిపింది.

విశ్వవిద్యాలయానికి చెందిన గ్రాడ్యుయేట్స్ దేశ, విదేశాల్లోని ఉన్నతమైన సంస్థల్లో ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారు, కొంతమంది తమ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీస్ పూర్తి చేసిన తరువాత పీహెచ్ డీ ప్రోగ్రాంస్ కు నేరుగా ప్రవేశాలను సంపాదిస్తున్నారు.చదువు, ప్లేస్మెంట్స్ మధ్య ఉన్న సహ జీవన సంబంధం అర్థం చేసుకోవడం, యూనివర్శిటీ కెరీర్ డవలప్ మెంట్ సెంటర్ శిక్షణనిస్తుంది, విద్యార్థుల కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.గూగుల్, మైక్రోసాఫ్ట్,డెల్, గోల్డ్ మ్యాన్ సాక్స్, ఎల్ అండ్ టీ, యూబీఎస్ గ్రూప్, ఎస్ అండ్ పీ గ్లోబల్, ఐబీఎం, ఎయిర్ బస్, హెచ్ సీఎల్ టెక్, టాటా పవర్ వంటి బహుళ జాతీయ సంస్థలతో యూనివర్శిటీకి ఉన్న శక్తివంతమైన లింక్స్ వివిధ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపింది. షివ్ నాడర్ యూనివర్శిటీ, ఢిల్లీ-ఎన్సీఆర్, డాక్టర్. రాజీవ్ కుమార్ సింగ్, అసోసియేట్ ప్రొఫెసర్ ఛైర్ పర్సన్ మీడియాతో చర్చిస్తూ ఇలా అన్నారు,తెలంగాణ హైదరాబాద్ నగరానికి చెందిన విద్యార్థులు మా విభిన్నమైన,సమీకృఎత క్యాంపస్ లో చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. గత సంవత్సరాలలో వలే, ఈ ఏడాది కూడా మా అన్ని ప్రోగ్రాంస్ కోసం హైదరాబాద్ నుండి అనూహ్యమైన ప్రతిస్పంద నను మేము చూస్తామని పేర్కొన్నారు.

దరఖాస్తు పత్రం యూనివర్శిటీ అధికారిక వెబ్ సైట్ (http:// www.snu.edu.in/home) లో లభిస్తుంది. 2024-25 కోసం, యూనివర్శిటీ గ్రేడ్ 12లో తమ సంబంధిత స్కూల్స్ లో విద్యాపరమైన సామర్థ్యంలో ఉన్నత స్థానం సంపాదించిన విద్యార్థుల కోసం యూనివర్శిటీ కొత్త ఉపకార వేతనం పరిచయం చేసింది. ఉపకార వేతనాలు గురించి వివరాలు ఇక్కడ ఉన్నాయి : scholarship@snu.edu.in లో చూడవచ్చు అన్నారు.

# అద్భుతాలు జరగనున్నా.అడ్వర్టైజింగ్ రంగం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోనే తొలిసారి ఇన్ఫ్లుయెన్సర్ కనెక్ట్ అనే పేరుతో ఆవిష్కృఎతమైన వెబ్సైట్ అడ్వర్టైజింగ్ పోర్టల్ ప్రారంభమైంది... ఇంతకుముందు ఎప్పుడూ లేని విధంగా.. అడ్వర్టైజర్లను, సెలెబ్రిటీలను అనుసంధానం చేసే డైరెక్ట్ పోర్టల్ ఇన్ఫ్లుయెన్సర్ కనెక్ట్. నేటితరంలో వ్యాపార ప్రకటనల అవసరాలకు తగినట్టు అన్ని సదుపాయాలు ఈ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం లాంచ్ అయిన ఐసీ పోర్టల్లో ఇప్పటికే దాదాపు 200 మంది ఇన్ఫ్లుయెన్సర్లు, సెలెబ్రిటీలు, వ్యాపార - వాణిజ్య సంస్థల రిజిస్ట్రేషన్లు జరిగి ఉన్నాయి.వ్యాపారస్తుల యాడ్ నీడ్స్ కోసం సులువైన మార్గంగా ఐసీని రూపొందించామని సంస్థ వ్యవస్థాపకులు నరేంద్ర గోకవరపు ( విక్కీ ), ఉపద్రష్ట పార్థసారథిలు తెలిపారు. ఇండియన్ అడ్వర్టైజింగ్ రంగం దాదాపు 70 వేల కోట్ల ఇండస్ట్రీ. కానీ ఇప్పటికీ వ్యాపార ప్రకటనలు చేయడం ఎలా అనేది కొన్ని వేల మంది ఔత్సాహికులకి క్వశ్చన్ మార్క్ గానే మిగిలిపోయింది. ఏటా కొన్ని వేల స్టార్టప్ కంపెనీలు, ఎన్నో వందల ఎంటర్ప్రెన్యూర్లు పుట్టుకొస్తున్న దేశం మనది. కానీ చాలా మంది సరైన ప్రచార సాధనాలు లేక వెనకబడిపోయారు. ఐసీ పోర్టల్ ద్వారా.. ఔత్సాహిక బిజినెస్ మెన్లు తమ ఉత్పత్తులను బ్రాండింగ్ చేసుకునేందుకు సెలెబ్రి టీలను చాలా స్వల్ప కాలంలోనే వెతికి ఆ పనిని నెరవేర్చుకోవచ్చు. అని నరేంద్ర గోకవరపు ( విక్కీ ) చెప్పారు.సోషియల్ మీడియా జోరుగా సాగుతున్న ఈ కాలంలో చాలా మంది ఇన్ఫ్లుయెన్సర్లు సరైన వేదిక లేక వెనకబడిపోతున్నారు. అలాంటి వాళ్ళందరికీ ఐసీ పోర్టల్ ఉపయోగకరంగా ఉంటుంది. ఇది కేవలం తెలుగు రాష్ట్రాలకే కాదు.. దేశవ్యాప్తంగా కూడా విస్తరించే పోర్టల్. హైదరాబాద్లో మొదలైన ఐసీ, ఈ ఏడాది చివరికి దేశంలోని పది ప్రధాన నగరాలలో నెలకొంటుంది. వచ్చే ఐదేళ్ళలో ఖండాంతరాలు దాటి ప్రపంచ ప్రకటనా రంగంలో కీలకపాత్ర పోషించనుంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ నియోజకవర్గం కండ్లకొయ్యలోని ఎస్వీఆర్ కన్వెన్షన్ లో శుక్రవారం బౌరంపేట్ నివాసులు బాల్ రెడ్డిగారి మాధవరెడ్డి కుమారుని వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ జడపల్లి శ్రీధర్‌కు డాక్టరేట్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: తక్కువ వోల్టేజ్ అధికశక్తి సమకాలిక బక్ కన్వర్టర్ రూపకల్పన,మోడలింగ్, విశ్లేషణలపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవి ద్యాల యంలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజ నీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి అడపల్లి శ్రీధర్ కు డాక్టరేట్ వరించింది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వారణాసిలోని ప్రఖ్యాత ఐఐటీ (బీహెచ్ఐయూ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యుడు ప్రొఫెసర్ మిత్రేష్, కుమార్ వర్మ దీనికి బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించిన ట్టు తెలిపారు. జడపల్లి శ్రీధర్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఆదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్-కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టీ.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం రసాభాస



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియో జకవర్గం లింగోజిగూడ డివిజన్,చంపాపేట్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో రసా భాసగా మారింది. చం పాపేట్ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్య కర్తల సమావేశంలో ఒకరిపై ఒకరు విమర్శలు ఒప్పించుకోవడంతో వివాదం చేరింది.లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి,కాంగస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడ్డి ప్రభాకర్ రెడ్డి మధ్య వాగ్వాదం చిలికి చిలికి తాళస్థాయికి చేరుకుంది.మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి,టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్ స్టేజి పై ఉండగానే బయటపడ్డ ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకుల మధ్య బయటపడ్డ వర్గ పోరు. ఇటీవల జరిగిన శాసనసభ ఎలక్షన్లలో లింగోజిగూడ,చంపాపేట్ డివిజన్ ఐదు నుంచి 6000 మధ్య లో మాత్రమే ఓట్లు వచ్చాయని ఈ కార్యకర్తల సమావేశంలో జెక్కిడి ప్రభాకర్ లేవనెత్తడం పై, లింగోజిగూడ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫోర్ లీడర్ దరి పల్లి రాజశేఖర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువు వర్గాల మధ్య మాట మాట పెరిగి వివాదం చెలరేగి తోపులాటకు దారితీసింది. వివాదం సద్దుమనకపోవడంతో సహానాని గుర్రై సమావేశం మధ్యలో నుంచి సునీత మహేందర్ రెడ్డి, మధు యాష్కి వెళ్ళిపోయారు.

## ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించిన నాయకులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్19) :
ముఖ్యమంత్రి సభాస్థలిని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 22న, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ వేస్తున్నందున ఏర్పాటుచేసిన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డిహరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, హజ్ యాత్ర సభ్యుడు ముజీబ్, శామీర్‌పేట మండలం అధ్యక్షుడు వైఎస్ గౌడ్, తుంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మహ్మద్ యూసఫ్ అలీ, తదితర నాయకులు సభ ఏర్పాట్లను పరిశీలించారు.

### ఘనంగా జరిగిన తెలుగు విశ్వవిద్యాలయం

# వ్యవస్థాపక దినోత్సవం

## ప్రముఖ చిత్రకారులు అంబాజీకి విశిష్ట పురస్కార ప్రదానం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం బాచుపల్లి ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ప్రతిఏటా సాహిత్య, సాంస్కృతిక, లలిత కళా రంగాల నుండి ప్రముఖులను ఎంపిక చేసి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వారికి విశిష్ట పురస్కారం పేరిట సత్కరిస్తుంది. ఈ ఏడాదికి గాను ప్రముఖ చిత్రకారులు సి.వి.అంబాజీని ఎంపిక చేసి వ్యవస్థాపక దినోత్సవంలో విశిష్ట పురస్కారం పేరిట జ్ఞాపికతో పాటు లక్ష రూపాయల నగదును అందజేసి ఘనంగా సత్కరించారు. తొలుత వర్సిటీ రిజిస్ట్రార్ భట్టు రమేష్ అతిథులకు స్వాగతం పలుకుతూ 1985లో అసెంబ్లీ ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన విశ్వవిద్యాలయ స్థాపక ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. సభకు అధ్యక్షత వహించిన వర్సిటీ ఉపాధ్యక్షులు తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ వెయ్యేళ్ల వరకు నిలిచే విధంగా తెలుగు విశ్వవిద్యాలయం రూపొందాలని, వర్సిటీలోని శాఖలన్నింటికీ ప్రత్యేక భవనాలు నిర్మించే విధంగా రూపకల్పన జరగాలనే సంకల్పంతో బాచుపల్లి ప్రాంగణంలోకి అడుగుపెట్టామని తెలిపారు. జానపదునిగా ప్రాథమిక విద్యతోనే చదువును ముగించి ప్రపంచ స్థాయి చిత్రకారునిగా ఎదిగిన అంబాజీకి విశిష్ట పురస్కారం అందజేయడం తన అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్.వి. విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి ఇనాక్ ప్రసంగిస్తూ తెలుగు సాహిత్యాన్ని సంస్కృతిని పరిరక్షిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయాన్నే విశ్వవ్యాప్తం చేయడానికి కృషి జరగలాని, కేవలం పురస్కారాలను అందించడమే కాకుండా దేశీ, జానపద, సాంప్రదాయ కళలను సమాజానికి అందించే దిశగా వర్సిటీ పనిచేయాలని అన్నారు. అసాధారణ ప్రతిభ పాటవలను కలిగిన సిబ్బంది వర్సిటీ ఉండడం విద్యార్థుల అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారి, ప్రముఖ కవి డా.ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అందజేస్తున్న విశిష్ట పురస్కారానికి తెలుగు సాహితి సాంస్కృతిక రంగంలో విశేష కృషిచేసిన ప్రముఖుని పేరును జతచేసినచో ఈ పురస్కారానికి మరింత శోభాయామానంగా ఉంటుందని సూచించారు. తనకు విశ్వవిద్యాలయంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. పురస్కార గ్రహీత అంబాజీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయం తనను గుర్తించి విశిష్ట పురస్కారాన్ని అందజేసినందులకు వర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా విశ్వవిద్యాలయం లలిత కళా పీఠం జానపద, సంగీత, నృత్య విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు రక్తికట్టించాయి. సమన్వయకర్తగా విస్తరణ సేవా విభాగం సహాయ సంచాలకులు రింగు రామ్మూర్తి వ్యవహరించారు.

### బీఆర్ఎస్ పార్టీ నుండి..

# భూమోళ్ల కృష్ణయ్య సస్పెండ్



వికారాబాద్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19)ః పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున వికారాబాద్ నియోజకవర్గంలోని భూమొల్ల కృష్ణయ్యను బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం,పార్టీ నుంచి శాశ్వతంగా సస్పెండ్ చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి. ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తలిపారు. గత కొంత కాలంగా పార్టీ నాయకులకు, పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అతన్ని అదిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. గతంలో భూమోళ్ల కృష్ణయ్యకు మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్య తీవ్ర విబేధాలు ఉన్న సంగతి అందరికి తెలిసిందే.

# ప్రజల దాహం తీర్చేందుకే చలివేంద్రం సీఐ ఆంజనేయులు



చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ అంజనేయులు

మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19)ః ప్రజల దాహం తీర్చేందుకే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ తరఫున మండల పరిధిలోని ఏన్కతల గ్రామంలో ఆయన చేతుల మీదుగా రుబ్బెన కట్ చేసి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ... ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో వివిధ గ్రామాలకు ప్రయాణిస్తున్న ప్రయాణికులకు బాట సారీలకు దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రజలు ఎండలలో ఎక్కువ తిరగకుండా ఉండాలని నీళ్లు ఎక్కువగా తాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్. పోలీస్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

### నేడు తాండూర్ మండలంలో

# ఎమ్మెల్యే, ఎంపీ పర్యటన



తాండూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19)ః సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎంపీ రంజిత్ రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నేడు తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తారు. నారాయణపూర్, వీరిశెట్టిపల్లి,గోనూర్, చంగేస్పూర్, ఎల్మ కన్య, ఓగిపూర్, చంద్రవంచ, చిట్టి ఘనపూర్, బెల్కతుర్ పర్వతాపూర్, చింతామణి పట్నం, చెంగోల్, గౌతాపూర్, గ్రామాలలో పర్యటిస్తూ రోడ్ షోలు, సభలు సమావేశాలు నిర్వహించునట్లు తెలిపారు.

# ప్రతిభను వెలికితీసేలా..

## కార్పొరేటర్ జ్యోతిరెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ :
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు సానబెడుతూ, వారు సరికొత్త ప్రయోగాలను ఆవిష్కరించేలా, సమాజంలో చోటు చేసుకున్న పలు సమస్యలకు పరిష్కారాలు సూచించేలా, చిన్నారుల చిట్టి బుర్రలు గట్టి ఆలోచనలు చేసేలా పలు రకాల కాంపిటీషన్‌లో పాల్గొనేలా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని కార్పొరేటర్ జ్యోతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధు డ్రాయింగ్ అండ్ ఆయిల్ పెయింటింగ్ ఇన్స్టిట్యూట్ నిజాంపేటలో రంగోత్సవము ఇంటర్నేషనల్ లెవెల్ లో, ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్ అమరావతి వాళ్లు నేషనల్ లెవెల్‌లో కండక్ట్ చేశారు. ఆర్ట్ కాంపిటీషన్లో పాల్గొని గెలుపొందిన పిల్లలకు మధు పెయింటింగ్ ఇన్స్టిట్యూట్ వారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట 27వ వార్డు కార్పొరేటర్ ఎల్లంబై జ్యోతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం జ్యోతి రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలుగు తీయడానికి ఇలాంటి కాంపిటీషన్ లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ డైరెక్టర్లు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

- నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19)ః క్రీడలతో శరీర దారు ఢ్యంతో పాటు మానసి క ప్రశాంతత కలుగు తుందా ఏర్పడుతుందని డిసిసి ప్రధాన కార్య దర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని మన్నెగూడలో డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రాకంచెర్ల పెంటయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరుకానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువకు ల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.




## నూతన వధువరులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరామ్మ



నూతన వదువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

దోమ,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 19)ః దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో వెంకటేశ్ ముదిరాజ్, పల్లవిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరామ్మ. ఈ కార్యక్రమంలో ఆనంద్, లింగయ్య, భాస్కర్, నర్సింలు, బోయిని నర్సింలు, చంద్రకాంత్, రాములు ,సంపెల్లి చెన్నయ్య, చెన్నయ్య,చంద్రయ్య, వెంకటయ్య, కైసర్, మల్లేశ్, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొంపల్లి గ్రామంలో బీజేపి నాయకుల

# ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 19)ః
దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామం లో బిజెపికి ఓటు వేసి కొండా విశ్వేశ్వరెడ్డిని గెలిపించాలని వారి సోదరి డా. మీరా బొంపల్లి గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం చేశారు. నరెంద్రమోదిని మళ్ళి ప్రదాని అవుతారని వారి ప్రభూత్వం అవినీతి లేని ప్రభూత్వంగా ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తి భారత దేశం విశ్వగురువుగా చెయడంమే వారి లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండలం బిజెపి అద్యక్షుడు పొరల అనంతయ్య యాదవ్, బిజెపి నాయకులు మేకల యాదయ్య ,బొంపల్లి బూత్ అద్యక్షులు, నర్సిహ, అంజనేయులు పణప్రమూఖ్, రవింధర్, మల్లేష్, హన్మం తు, మల్లయ్య, నర్సింలు, మహేంధర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.